మహాదుర్గగా అమ్మవారు..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని వివిధ ఆలయాల్లో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సైనిక్‌పురి శంకర్‌మఠ్ విజయ వినాయక దేవాలయంలో వెలసిన శారదాంబ అమ్మవారు మహాదుర్గాగా దర్శనం ఇవ్వగా.. కుంకుమార్చనలు, అఖండదీపారాధన, గణపతి పూజలతోపాటు హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దేవాలయ ధర్మాధికారి పండరీనాథ్, మేనేజర్ సుబ్రమణ్యన్, తదితరులు పాల్గొన్నారు. *– నేరేడ్‌మెట్, అక్టోబర్ 22*

మల్కాజిగిరి ఏసీపీకి గుండెపోటు ..

మల్కాజిగిరి, అక్టోబర్ 22: అసెంబ్లీ ఎన్నికల విధుల్లో ఉన్న మల్కాజిగిరి డివిజన్ ఏసీపీ శ్రీనివాస్‌కు గుండెపోటు వచ్చింది. మల్కాజిగిరి పోలీసుల కథనం ప్రకారం.. మౌలాలి, మల్కాజిగిరి ప్రాంతాల్లో ఎన్నికల విధుల్లో భాగంగా ఆదివారం చెక్ పోస్టులను పరిశీలిస్తున్న ఏసీపీ ఒక్క సారిగా కుప్పకూలి పడిపోయారు. వెంటనే స్పందించిన పోలీసులు అతడిని సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానకు తలించారు. అక్కడ ఏసీపీని పరిశీలించిన డాక్టర్లు కోలుకుంటున్నారని తెలిపారు.

కొలనులో పడిన కొడుకు.. రక్షించబోయి తండ్రిమృతి

మల్కాజిగిరి, అక్టోబర్ 22: కొలనులో పడిన కుమారుడిని రక్షించబోయిన తండ్రి మరణించాడు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ లక్నోకు చెందిన మహ్మద్ అన్వర్ నజీమ్(33) కుటుంబంతో కలసి నగరానికి వచ్చి మౌలాలిలో ఉంటున్నారు. ఆదివారం సాయంత్రం మౌలాలిలోని గుట్టపైకి కుటుంబంతో కలసి వెళ్లారు. అక్కడ ఆడుకుంటున్న కుమారుడు ప్రమాదవశాత్తు అక్కడ ఉన్న కొలనులో పడ్డాడు. వెంటనే తండ్రి మహ్మద్ అన్వర్ నజీమ్ కొలనులోకి దిగి కుమారుడిని రక్షించి అతను నీట మునిగాడు. అక్కడే ఉన్న భార్య అక్కడ ఉన్నవారికి విషయం తెలిపింది. వారువచ్చి చూసేలోగా అన్వర్ నీటిలో మునిగిపోయాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి కొలనులో నుంచి మృతదేహాన్ని బయటకుతీశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ మార్చురీకి తరలించారు.

మల్కాజిగిరి డివిజన్, విమలాదేవినగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరిలో జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నేతలకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

ప్రజల సంక్షేమానికి కృషి

మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 22: ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన విస్తృతంగా ప్రచారం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజక వర్గంలోని ప్రజలు అధైర్యపడవద్దని ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని అన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చి న హామీలను తప్పకుండా అమలుపరుస్తామని అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి వచ్చి నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తుంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, జేఏసీ వెంకన్న, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కృపా ఆనంద్‌కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

బీఆర్ఎస్ మహారాష్ట్ర ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు



అల్వాల్‌లో బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో పార్టీ మహారాష్ట్ర ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావును సన్మానిస్తున్న నేతలు

మల్కాజిగిరి, అక్టోబర్ 22: బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ మహారాష్ట్ర ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్, సూర్యనగర్‌లో పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానం గురించి వంశీధర్ రావు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో ప్ర చారంపై కార్యకర్తలు పక్కా ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించడానికి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జై దుర్గా యువజన సంఘం వ్యవస్థాపకుడు సీను, నందికంటి నరేశ్, క్రాంతికుమార్, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, దుర్గేశ్, భాస్కర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్‌లు..

మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 22: లాఫింగ్.. జంపింగ్.. ఎక్సైజ్‌లతో ఆరోగ్యం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్, మినీ ట్యాంక్ బండ్‌పై వాకర్స్‌తోపాటు లాఫింగ్ క్లబ్ సభ్యులతో ఆయన చిట్‌చాట్ చేసి లాఫింగ్, జంపింగ్, ఓపెన్ జిమ్ ఎక్సైజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమ కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల రోగ్యం కోసం ప్రభుత్వం డివిజన్‌లలో జిమ్‌లు, పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని అన్నారు. సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ చూస్తే అభివృద్ధి ఎంతజరిగిందో అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీగౌడ్, బద్దం పరశురాంరెడ్డి, మురుగేశ్, జేఏసీ వెంకన్న, ఫరీద్, గుప్త, తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ రాజీవ్ వీకర్స్ సెక్షన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మమతారాజశేఖర్ రెడ్డి , మహిళలు

అల్వాల్ రిట్రీట్ కాలనీలో బతుకమ్మతో మహిళలు.. చిన్నారులు

సందడిగా బతుకమ్మ వేడుకలు

మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి.. సాయంత్రం ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలతో పాటు గౌరమ్మలను నిమజ్జనం చేశారు. అల్వాల్‌లోని రాజీవ్ వీకర్స్ సెక్షన్ బస్తీలో జరిగిన బతుకమ్మ సంబురాలలో మర్రి మమతారాజశేఖర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి సతీమణి ప్రమీలారెడ్డి, రేణుక, నిర్మలా రెడ్డి, శ్వేత, లక్ష్మి, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు. *– అల్వాల్, అక్టోబర్ 22*